


ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక
# సూర్య

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

గురువారం, 21 డిసెంబర్ 2023 9 పేజీలు


## పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేయాలి
### -రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్




## వయసు అర్హత గల ప్రతి ఒక్కరి వివరాలు
## ఓటరు జాబితాలో ఉండాలి




## పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి



### ఆదనపు కలెక్టర్

**ఆదిలాబాద్ డిసెంబర్ 20 సూర్య మేజర్ న్యూస్,**

విద్యార్థులు వచ్చే పది పరీక్షల్లో కష్టపడి చదివి, వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని అదనపు కలెక్టర్ ఎల్బీ, కోరారు జిల్లా కలెక్టర్ ఆదిలాబాద్ ఆదేశానుసారం. షెడ్యూల్డు కులాల, వెనుకబడిన తరుగతుల అభివృద్ధి శాఖల ఆద్వర్యంలో జిల్లాలో గల వసతిగృహములలో 10 వ తరగతి చదువుచున్న విద్యార్థిని,విద్యార్థులకు 2023-24 విద్యా సం,, లో 10 వ తరగతి వార్షిక పరిక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత కొరకు ప్రేరణ, అవగాన సదస్సును న్యూ అంబేద్కర్ భవన లో నిర్వహిచారు. ఈ కార్యక్రమా ప్రారంభోత్సవానికి అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా,బి.సునీత కుమారి,డిఎస్సిడిఓ(ఎస్సిడిడి),రాజలింగు,డిబిసిడిఓ,ఏఎస్ఐబల్యూట', ఏబిసిడబల్యూఓ, హెచ్ఐబల్యూఓసు కార్యాలయపు పరివేక్షకులు, ఎస్సి, బిసి వసతి గృహ విద్యార్థిని, విద్యార్థునులు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ ఎల్బి , ప్రారంబించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సమాయాన్ని వృదా చేయకుండా,చదువుకోవాలన్నారు మార్చిలో వార్షిక పరీక్షలు ఉన్నందున సెలవు రోజులలో ఎవరు ఇంటికెళ్లకుండా వసతి గృహములో ఉండి చదుకోవాలన్నారు. ఏదైనా సబ్జెక్టులో అనుమానాలుంటే వెంటనే టీచర్స్‌కి అడిగి అనుమానల్ని నివృత్తి చేసుకోవాలన్నారు ఏదైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకోరావాలన్నారు.మంచిమార్కులతో ఉత్తీర్ణత సాదించి ఇంటర్మీడియట్‌లో మంచి గ్రూప్‌ను ఎన్నుకొని ఉన్నత చదువులు చదివి జీవితంలో స్తిరపడాలని చెప్పారు. తర్వాత విద్యార్థులకు ఆల్ ఇన్ వన్స్ , ఎగ్జామ్స్‌కు అవసరమైన సామగ్రిని అందజేసారు. ఈ కార్యక్రమలో సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి
### - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

**ఆదిలాబాద్ డిసెంబర్ 20 సూర్య మేజర్ న్యూస్,**




రానున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాదు నుండి పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ, ఇతర అంశాలపై జిల్లా కలెక్టర్లు,సంబంధిత అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, త్వరలో పార్లమెంటు ఎన్నికలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఓటరు జాబితాను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని, జాబితాలో తప్పులు లేకుండా రూపొందించాలని అన్నారు. 18 సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేయించాలని, మార్పులు, చేర్పులకు సంబంధించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఓటరు నమోదుపై పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా స్వీప్ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.




ఆదిలాబాదు కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. మాట్లాడుతూ, రానున్న పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్లు ఇప్పటికే పరిశీలించడం జరిగిందని తెలిపారు. చేపట్టనున్న ఇతర ఏర్పాట్లను వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐటీడీఏ పిఓ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్లు ఖుష్బు గుప్త, శ్యామలాదేవి, ఆర్డీఓ స్రవంతి,సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేయాలి

## రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్

**ఆసిఫాబాద్ ప్రతినిది, 20 డిసెంబరు, సూర్య మేజర్ న్యూస్**

రానున్న పార్లమెంట్ ఎన్నికలకు ఓటర్ జాబితా తయారీతో పాటు ఎన్నికల పకడ్బందీ నిర్వహణకు సర్వం సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, ఆర్డీవో కదం సురేష్ లు పాల్గొన్నారు. సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారి మాట్లాడుతూ మరి కొద్ది రోజుల్లో పార్లమెంటు ఎన్నికలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ఓటర్ల జాబితా నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. జాబితాలో తప్పులు లేకుండా చూడాలన్నారు. 18 సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు అయ్యే విధంగా



చూడాలన్నారు. దీని కోసం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని లాంటివి మార్పులు చేర్పులు చిరునామా మారిన వారు చేసుకున్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల్లో తహసిల్దార్లు, సంబంధిత శాఖ అధికారులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# భైంసాలో ఘనంగా సంత్ గాడ్గేబాబా వర్ధంతి

**భైంసా,20 డిసెంబరు, సూర్య మేజర్ న్యూస్**



భైంసా పట్టణంలోని ధోబీ గల్లీలో బుధవారం రజక సంఘం, బిఎస్ఐ భైంసా శాఖ ఆధ్వర్యంలో 67 వ సంత్ గాడ్గేమహారాజ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా భైంసా అధ్యక్షులు ప్రసంజీత్ హేమ్లే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంత్ గాడ్గేబాబా గొప్ప సామాజిక సంఘసంస్కర్త అని కొనియాడారు. అంతేకాకుండా సంత్ గాడ్గేబాబా 150 పాఠశాలలు, ట్రస్టులు, గోశాలలు,శరణాలయాలు, ఆస్పత్రులు,వృద్ధాశ్రమాలు స్థాపించి వాటి అభివృద్ధికి దోహదపడ్డారన్నారు. ఆయనను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని స్వచ్ఛభారత్ కోసం తమ వంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భైంసా రజక సంఘం సొసైటీ సభ్యులు,భూమన్న, భీమేష్,సాయినాథ్,శంకర్,ముత్యం,బిఎస్ఐ భైంసా అధ్యక్షులు ప్రసంజీత్ హేమ్లే, మరియు రజక సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల వేతన సవరణ చర్చలు వెంటనే ప్రారంభించాలి

## ఎల్.ఐ.సి. ఉద్యోగులు, అధికారుల నిరసన

**అదిలాబాద్ డిసెంబర్ 20 సూర్య మేజర్ న్యూస్,**

ఉద్యోగుల వేతన సవరణ చర్చలు వెంటనే ప్రారంభించాలని ఎల్ఐసి జాయింట్ ఫ్రంట్ ఆదిలాబాద్ శాఖ కన్వీనర్ దౌలత్ రావు




డిమాండ్ చేశారు. బుధవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో భారతీయ జీవిత బీమా సంస్థ శాఖ కార్యాలయం ఆదిలాబాద్ ఆవరణంలో ఉద్యోగుల, అధికారుల అంశాలపై ఎల్ ఐ సి యాజమాన్య ఏకపక్ష వైఖరిని వ్యతిరేకిస్తూ ఎల్ ఐ సి ఉద్యోగులు, అధికారులు నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల వేతన సవరణ చర్చలు వెంటనే ప్రారంభించాలని కోరారు. నూతన పెన్షన్ పథకం కవర్ అవుతున్న ఉద్యోగులకు యాజమాన్యం చెల్లించే కాంట్రిబ్యూషన్ 10 నుండి 14 శాతానికి పెంచాలని,డిమాండ్ చేశారు. అన్ని క్యాడర్లలో రిక్రూట్మెంట్ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం నాయకులు క్రిష్ణ, శ్యాంరావు,సి. హెచ్. శోక్ కుమార్, సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎ.వి. ఎస్. సుధాకర్, వికాశాధి కారుల సంఘం నాయకులు భాస్కర్,రవికిరణ్, వెంకటేశ్వర్లు, ఉద్యోగ సంఘాల నాయకులు గణేష్, నసీరుద్దీన్,నీలానంద్,జగదీశ్వర్,సుమంత్ కుమార్, శ్రీనాథ్,సాయి క్రిష్ణా, ఫహీం సిద్దిక్, చంద్ర శేఖర్, శ్రీరాం,శ్రీధర్,రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో యువత గ్రామీణ స్థాయి నుండి జాతీయ స్థాయిలో రాణించాలి.ఎంపిటిసి




**నేరడిగొండ డిసెంబర్ 20 సూర్య మేజర్ న్యూస్,**

యువకులు క్రీడల్లో గ్రామీణ స్థాయి నుండి జాతీయస్థాయిలో రాణించాలని వడూర్ గ్రామ ఎంపీటీసీ అంబేకర్ పండరి, కోరారు బుధవారం మండలంలోని వడూర్ గ్రామ యువకులకు,క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువత చేడు వ్యసనాల జోలీ వెళ్లకుండా, క్రీడల పైన దృష్టి సారించి. ఉన్నత స్థాయి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎస్ కె ఫయాజ్ నాయకులు గాదె శంకర్ పంచాయతీ కార్యదర్శి నర్సారెడ్డి. గ్రామస్తులు పాల్గొన్నారు.

## గంజాయి సాగు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం



**నేరడిగొండ డిసెంబర్ 20 మేజర్ న్యూస్,**

గంజాయి సాగు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని. జిల్లా వ్యవసాయ శాఖ ఇంచార్జి అధికారి ఎన్. రమేష్, అన్నారు. బుధవారం మండలంలోని లింగట్ల గ్రామంలో వ్యవసాయ శాఖ,ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గంజాయి సాగు నిర్మూలన పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు,గంజాయి సాగు చేయకూడదని సూచించారు. గంజాయి సాగు చేసే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గంజాయి సాగు చేసే రైతులకు రైతు బంధు పథకం నిలిపివేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ ఏ డి ఏ శ్రీధర్ స్వామి, ఎక్సైజ్ ఎస్సై చంద్రశేఖర్,మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ఏఈఓ గజెందర్,నేరడిగొండ పాక్స్ చైర్మన్ సాబ్లే కిషోర్ సింగ్, రైతులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఆదిలాబాదు సాఫ్ట్ బాల్,బేస్‌బాల్ జట్టు ఎంపిక:

**ఆసిఫాబాద్ ప్రతినిధి 20 డిసెంబరు సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల మరియు కళాశాల ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో అండర్-19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సాఫ్ట్ బాల్ , బేస్ బాల్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాలుర జట్టు ఎంపిక చేయడం జరిగింది ఈ ఎంపిక పోటీలలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆసిఫాబాద్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి నైతం శంకర్,ప్రిన్సిపాల్ ఊటూరిశ్రీనాథ్ పిడి సట్లశంకర్ ఉమ్మడి ఆదిలాబాద్ కార్యదర్శి బి బాబురావు ,కోట యాదగిరి,రాకేష్,సంతోష్ వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సిపిఐ పార్టీ ఆవిర్భావ వేడుకలను జయప్రదం చేయండి

## సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్ పిలుపు





**అదిలాబాద్ డిసెంబర్ 20 సూర్య మేజర్ న్యూస్,**

సిపిఐ పార్టీ ఆవిర్భావ వేడుకలను జయప్రదం చేయాలని.సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్ పిలుపునిచ్చారు.సిపిఐ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకుని, బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయం ముందర పార్టీ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్, జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ పార్టీ కార్యాలయం నుండి నేతాజీ చౌక్,అంబేత్కర్ చౌక్, గాంధీ చౌక్, దేవిచంద్ చౌక్, అశోక్ రోడ్ ,ఓల్డ్ బస్టాండ్, వినాయక చౌక్, మీదుగా వెళ్లి తెలంగాణ చౌక్ లో అమరవీరుల స్థూపానికి పులా మాలలు వేసి ఆర్టీసీ బస్టాండ్ మీదుగా సిపిఐ కార్యాలయం వరకూ నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి సిర్ర దేవేందర్,మాట్లాడుతూ ఈనెల 20 నుండి 26 వరకు జరుగు సిపిఐ 99 ఆవిర్భావ వేడుకలను పట్టణ మండల గ్రామ స్థాయిలలో అరుణ పతాకలను ఎగురవేసి ఘనంగా నిర్వహించాలని కోరారు. 1925 డిసెంబర్ 26న కాన్పూర్లో ఆవిర్భవించినటువంటి సిపిఐ పార్టీ ఆవిర్భవించినాడే దున్నే వారికి భూమి కావాలని పార్టీ చెప్పడం జరిగిందని అన్నారు. నాటి నుండి నేటి వరకు బడుగు బలహీన వర్గాల పేద ప్రజల కార్మిక కర్షకుల కోరకు ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందని అన్నారు.ఈనెల 26వ తేదీన పార్టీ ఆవిర్భావ వేడుకల సందర్భంగా పార్టీ ప్రజాసంఘాలు విద్యార్థి యువజన కార్మికులు కర్షకులు మేధావులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ అరుణ్ కుమార్, చిలుక దేవిదాస్, కుంటాల రాములు,మెస్రం భాస్కర్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు,కట్ట కృష్ణ స్వామి,బత్తుల గంగారెడ్డి,కె. చంద్రమౌళి, అర్దాంగి రమేష్,గెడం కేశవ్ సిపిఐ సీనియర్ నాయకులు నర్సింగ్ రావు,గణపతి, వసంత్, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామదుగు జాషువా, జిల్లా సీనియర్ నాయకురాలు కట్ట సునీత,జిల్లా నాయకులు భబ్బె, రాజు పృధ్వి జిల్లా నాయకులు మాడవి గణేష్ ,రమేష్ విఠల్, తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలలో సోలార్ హిట్‌లను మరమ్మత్తులు చేపించాలి

## -సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం.దినకర్

**ఆసిఫాబాద్ ప్రతినిధి ,20 డిసెంబరు ,సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో ఆశ్రమ పాఠశాలలో పడయిపోయిన సోలార్ హిట్ లను మరమ్మతులు చేసి విద్యార్థులకు అందుబాటులో తీసుకో రావాలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం.దినకర్ జిల్లా కమిటీ సభ్యులు గొడిసేల.కార్తిక్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే కమ్రం భీమ్ జిల్లా చలిలో తీవ్రతలో మొదటి స్థానంలో ఉంది జిల్లాలో ఆశ్రమ పాఠశాలలలో సోలార్ హిట్ ల కోసం ప్రభుత్వ కోట్ల రూపాయలు ఖర్చు చేసి విద్యార్థులకు సోలార్ హిట్ లను అమర్చింది, కానీ అవి విద్యార్థులకు ఏ మాత్రం ఉపయోగ పడటం లేదు దీని వలన విద్యార్థులు తీవ్రమైన చలిలో స్నానాలు చేయవలసి వస్తుంది కావున చలి తీవ్రత దృష్టి లో పెట్టుకొని వెంటనే



సోలార్ హిట్ లను మరమ్మతులు చేసి విద్యార్థులకు అందుబాటులో తేవాలని కోరుతున్నాము .

# మండల పరిషత్తు నిధుల వివరాల కొరకు ఆర్టిఐ దరఖాస్తు



**కుబీర్ ,20 డిసెంబరు ,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండలం జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ సాప పండరి బుధవారం రోజున మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 2018 వ సంవత్సరం నుండి 2023 వ సంవత్సరం వరకు మండల పరిషత్తుకు మంజూరైన నిధులు , ఆ నిధుల యొక్క ఖర్చు వివరాలను బిల్లులతో సహా మంజూరు చేయాలని ఆయన సమాచార హక్కు చట్టం ద్వారా అడగడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఆర్టిఐ దరఖాస్తు పట్ల ఎంపీడీవో సానుకూలంగా స్పందించారని అన్నారు.వీరితోపాటు కుబీర్ గ్రామస్తుడు నాగేందర్ ఉన్నారు.

## అండర్- 14 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 20 డిసెంబరు సూర్య మేజర్ న్యూస్**



నవంబర్ 7వ తేదీన ఉట్నూర్ కేబీ కాంప్లెక్స్ ఐటిడిఏ లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జోనల్ స్థాయి ఖో ఖో పోటీలలో మంచి క్రీడా ప్రదర్శించి ఈ నెల ఆసిఫాబాద్ జిల్లా గిరిజన ఆదర్శ క్రీడ పాఠశాల జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు 8వ తరగతి చుదువుతున్న భూపతి నాగరాజు ఎంపికయ్యాడు. ఈనెల 20-12-2023 నుండి 21-12-2023 తేదీల్లో జరిగే రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు ఎంపిక కావడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ ఊటూరి శ్రీనాథ్, సట్ల శంకర్ పిడి, కోట యాదగిరి పిఈటీ, హౌస్ మాస్టర్ గాడి సంపత్ ఆసిఫాబాద్ జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి పి.సాంబశివరావు అదేవిధంగా పాఠశాల అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు.

## మాటేగాం గ్రామంలో శిశు మందిర్ విద్యార్థుల క్షేత్ర పర్యటన



**బైంసా,20 డిసెంబరు ,సూర్య మేజర్ న్యూస్**

బైంసా పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిరం సుభద్ర నిలయం పాఠశాల 9వ తరగతి విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా మాటేగాం గ్రామంలోని వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా మాటేగాం గ్రామ రైతు ప్రవీణ్ కుమార్ విద్యార్థులకు రబి సీజన్లో పండించే పంటలు,డ్రిప్ ఇరిగేషన్ ఉపయోగాలు మరియు వ్యవసాయంలో ఆధునిక యంత్రాల వినియోగం గురించి విద్యార్థులకు వివరించారు.అనంతరం విద్యార్థులు గ్రామ గొర్రెల కాపరి పోతన్న ద్వారా గొర్రెలకు వచ్చే వ్యాధులు , వాటి రక్షణకు చేపట్టవలసిన చర్యలను వివరించారు.అనంతరం విద్యార్థులు గ్రామంలోని గోదాం నిల్వ కేంద్రానికి వెళ్లి ధాన్యాన్ని నిల్వచేసే విధానము గురించి అధికారుల ద్వారా తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.దేవేందర్ మాట్లాడుతూ ప్రత్యక్ష బోధన పద్ధతి విద్యార్థుల అభ్యసనాన్ని ప్రభావితం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుధాకర్,ప్రకాష్,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.





## పత్తి రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### జిల్లా మార్కెటింగ్ అధికారి గజానంద్

**మంచిర్యాల,డిసెంబర్ 20,సూర్య మేజర్ న్యూస్ :**
రైతులు తాము పండించిన పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే క్రమంలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని జిల్లా మార్కెటింగ్ అధికారి గజానంద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాలకు రైతులు తాము పండించిన పత్తి పంటను తరలించే క్రమంలో నిబంధనల మేరకు 8 శాతం నుండి 12 శాతం ప్రేమ మించకుండా తమ ఇంటి వద్దనే ఆరబెట్టుకొని నాణ్యమైన పత్తిని తీసుకువచ్చి కనీస మద్దతు ధర 7 వేల 20 రూపాయలు పొందాలని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 28వ తేదీకి వాయిదా

### -జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్

**మంచిర్యాల,డిసెంబర్ 20,సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈనెల 17వ తేదీన నిర్వహించవలసిన జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 28వ తేదీ ఉదయం 10.30 గంటలకు వాయిదా వేయడం జరిగిందని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గౌరవ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలతో సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

## విద్యార్థులు క్రీడలలో రాణించాలి

### - రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలను ప్రారంభించిన అరిగెల




**ఆసిఫాబాద్ ప్రతినిధి 20 డిసెంబరు సూర్య మేజర్ న్యూస్**
విద్యార్థులు విద్య తో పాటు క్రీడలలో రాణించాలని, జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణ, జెడ్పిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వరరావు, అన్నారు, బుధవారం జిల్లా కేంద్రంలోని కస్తూరిబా బాలికల క్రీడా పాఠశాల మైదానంలో 67 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలను ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో రాణించి జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు క్రీడలలో గెలుపు ఓటములు సహజమని ఓడిన వారు కృంగిపోకుండా గెలుపు కోసం ప్రయత్నం చేయాలన్నారు అలాగే క్రీడలలో పాల్గొనటానికి విచ్చేసిన వివిధ జిల్లాల విద్యార్థులకు పాలు ,ఎగ్స్ కొరకు తన వంతుగా 5000/- రూపాయలను స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారికి జెడ్పీటీసీ



అరిగెల నాగేశ్వర్ రావు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో. సింగల్ విండో చైర్మన్ ఆలీ బీన్ అహ్మద్, గంధం శ్రీనివాస్. సిద్దిక్ బాయ్. డి.ఎస్.పి ఎమ్ వెంకటరమణ. సీఐ రాజు. ,వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన 'మోడల్' విద్యార్థులు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 20 డిసెంబరు సూర్య మేజర్ న్యూస్**
జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని బి.సాయి దీక్ష , సిర్పూర్ (యూ) ఆదర్శ పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని జే.లోకేశ్వరి రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ఆసిఫాబాద్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్, సిర్పూర్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.వెంకటస్వామి తెలిపారు. పాఠశాల క్రీడా సమాఖ్య (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో ఆదిలాబాద్‌లో మంగళవారం నిర్వహించిన జోనల్ స్థాయి కబడ్డీ పోటీల్లో అండర్ 17 విభాగంలో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి జోనల్ స్థాయి ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. సాయి దీక్ష మరియు లోకేశ్వరి ఈ నెల 21,22,23వ తేదీలలో హన్మకొండలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఇరు పాఠశాలల ప్రిన్సిపాళ్ళు, ఉపాధ్యాయులు,



సిర్పూర్ యూ ఆదర్శ పాఠశాల పీడి ఆత్రం ధర్మారావు అభినందించారు.

## రైతు భరోసా నిధుల కోసం ఎదురు చూస్తున్న రైతులు

**ఆదిలాబాద్ డిసెంబర్ 20 సూర్య మేజర్ న్యూస్,**
తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రైతు భరోసా హామీ నిధుల కోసం జిల్లా వ్యాప్తంగా రైతులు ఎదురుచూస్తున్నారని, రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బోర్రన్న, సూచించారు. బుధవారం ఇంద్రవెల్లి మండలంలో రైతులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న రైతుల సంఖ్య 1,64,124 మంది రైతులుంటే సాగుచేస్తున్న వ్యవసాయ భూమి 4 లక్షల 85 వేల ఎకరాలలో వివిధ రకాలైన పత్తి, సోయాబిన్, కూరగాయలు, ఆకు కూరలు పండిస్తున్న రైతులకి నేటి వరకు కూడా,రైతు భరోసా



నిధులు,జమ కానటువంటి పరిస్థితి కనిపిస్తుందని,అన్నారు. ఖరీఫ్ లో గత జులై ఆగస్టు లో అకాల అతి భారీ వర్షాలు పడడంతో రైతులకు తీవ్రంగా పంట నష్టం జరిగిందని , ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరొక పక్క ప్రకృతి సహకరించకపోవడం వేసిన విత్తనాలను రెండు మూడు సార్లు వేయడంతో ,ఆర్థికంగా నష్టపోయిన పరిస్థితి కనిపిస్తుందన్నారు. తాము పండించిన పంటలకు సరైన మార్కెట్ లో గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు దినవస్థస్థితిలో ఉన్నారని అయన అన్నారు. ప్రస్తుతానికి యాసంగి పంటకి పెట్టుబడులు లేక ప్రయివేట్ వ్యాపారస్తుల దగ్గరనుండి వడ్డీ రూపేణా అప్పులు తీసుకోని తమ పంట పొలములో విత్తనాలు వేసుకుంటున్నారని,అయన అన్నారు. ప్రస్తుత యాసంగి (రబి) పంటకి పంట పెట్టుబడి కింద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు రోజుల క్రితం విడుదల చేసిన రైతు బంధు నిధులు 10వేల56 మందికి మాత్రమే 3 కోట్ల ఏడు లక్షల రూపాయలు రైతుబంధు నిధులని విడుదలచేసి చేతులు దులుపుకున్న సందర్భం కనిపిస్తుందని, అన్నారు. ఇంకా రెండో విడుతలో దాదాపుగా 49 వేల మందికి 32 కోట్ల 89 లక్షల రూపాయలు విడుదల చేయాలని రాష్ట్ర టెక్నాలజీస్ జిల్లా వ్యవసాయశాఖ ప్రపోజల్ పంపించినట్లుగా అందిన సమాచారం. కానీ ఒక పక్కన రైతులు ఆర్థిక దినవస్థని అర్థం చేసుకొని రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేసి ఆర్థిక భరోసా కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రైతుల తరుపున కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో రైతులు పి చిరంజీవి, మెస్రం గోదిరావు, రాంనివాస్, జైరాం, హరినాం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం

**తానూర్,డిసెంబర్ 20,సూర్య మేజర్ న్యూస్ :**
తానూర్ మండల కేంద్రంలోని హరిజనవాడ పాఠశాలలోని వికలాంగుల విద్యార్థులకు మంగళవారం వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన చికిత్స తో పాటు వైద్య సలహాలు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత,ఉపాధ్యాయులు భూమన్న,గంగాధర్,ముకుందాస్,సాయినాథ్,పోషకులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజలకు అందుబాటులో ఉండి వారి మన్ననలు పొందడమే పోలీసు ప్రధాన లక్ష్యం

## -మంచిర్యాల డీసీపీ సుధీర్ కేకన్

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 20, సూర్య మేజర్ న్యూస్.**
ఎటువంటి క్లిష్టమైన నేరాలు అయినా నూతన టెక్నాలజీని ఉపయోగించి కేసులను చేధించడంలో ప్రజలకు అందుబాటులో ఉండి వారి మన్ననలు పొందడమే పోలీసు ప్రధాన లక్ష్యం అని మంచిర్యాల డీసీపీ సుధీర్ కేకన్ అన్నారు. బుధవారం స్థానిక రామక్రిష్ణపూర్ పోలీస్ స్టేషన్ ను సాధారణ తనిఖీల్లో భాగంగా బెల్లంపల్లి ఏసీబీ సదయ్య, మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి తో కలిసి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవరిస్తూ కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని జాప్యం చేయకుండా పరిష్కరించాలన్నారు. అదేవిధంగా పాత నెరగాళ్లపై నిఘా ఉంచాలని, 100 డయల్ ఫిర్యాదుల పట్ల వేగవంతమైన స్పందన ఇస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో బీట్లు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహిస్తూ నేరాలను నియంత్రణ చెయ్యాలని అన్నారు అలాగే రోజు వారి వాహన తనిఖీలు చేస్తూ, నంబర్ ప్లేట్స్ సరిగ్గా లేని వాహనాల మీద నిఘా పెట్టాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చెప్పటాలని, డ్రంక్ &డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్ చేసే వారి పట్ల కఠినంగా వ్యవరించాలని రోడ్డు భద్రత నియమలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని తెలిపారు. గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలతోపాటు యువతను అప్రమత్తం చేయాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. పోలీసులంటే ప్రజల్లో గౌరవం పెరిగేలా ప్రతి ఒక్కరూ ప్రవర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ సదయ్య, మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి, రామకృష్ణాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ జి.రాజశేఖర్ పాల్గొన్నారు.









## లేడీస్ క్లబ్ సభ్యులకు ఆటల పోటీలు



**మందమర్రి టౌన్, డిసెంబర్ 20, సూర్య మేజర్ న్యూస్.**
సింగరేణి దినోత్సవ వేడుకలు-2023 సందర్భంగా లేడీస్ క్లబ్ సభ్యులైన మహిళలకు మందమర్రి ఏరియాలోని ఎల్లందు క్లబ్ లో బుధవారం ఆటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందమర్రి సేవ ప్రెసిడెంట్ ఏ.సవిత మనోహర్ పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లేడీస్ క్లబ్ మెంబర్స్ ఎంతో ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీలలో గెలిచిన మహిళలకు డిసెంబర్ 23న సింగరేణి పాఠశాల మైదానంలో నిర్వహించే సింగరేణి దినోత్సవ వేడుకలలో బహుమతులు అందజేయనున్నట్లు జీఎం కార్యాలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి భార్గవ్, లేడీస్ క్లబ్ సెక్రటరీ కావ్య, జాయింట్ సెక్రెటరీ శ్రావణి, ట్రెజరర్ కవిత, గేమ్స్ సెక్రటరీ ఊర్మిళ, కమిటీ మెంబర్స్ సుప్రియ, సుల్తానా, లేడీస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం సందర్శన కాంగ్రెస్ నాయకులు

**బెల్లంపల్లి డిసెంబర్ 20 సూర్య మేజర్ న్యూస్** .బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించారు. నాయకులు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి త్వరలో క్యాంప్ కార్యాలయంలో గృహప్రవేశం చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజల అభివృద్ధి ధ్యేయంగా ఎమ్మెల్యే వినోద్ క్యాంప్ కార్యాలయం నుంచి సుపరిపాలన అందించనున్నట్లు తెలిపారు బెల్లంపల్లి ఎన్నడు లేని విధంగా అభివృద్ధి చెందుతుందని ప్రజల నమ్మకాన్ని తప్పకుండా నిలబెట్టుకుంటామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో. పలువురు నియోజకవర్గ స్థాయి నాయకులు బండి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీగా పనిచేసే నాయకుడు వివేక్..గడ్డం వంశీ

**మందమర్రి టౌన్, డిసెంబర్ 20, సూర్య మేజర్ న్యూస్.**
చెన్నూర్ నియోజక వర్గంలో భయభ్రాంత రాజకీయాల సమయం ముగిసిందని, ప్రజల సమస్యలపై నిజాయితీగా పనిచేసే నాయకుడు వివేక్ వచ్చాడని ఎమ్మెల్యే తనయుడు గడ్డం వంశీ అన్నారు. బుధవారం మందమర్రి పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో వంశీ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు కృషి చేసిన కార్యకర్తలకు, ఓటు వేసి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపేందుకు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశామని తెలిపారు. చెన్నూర్ అభివృద్ధి బాటలో నడుస్తుందని అందులో భాగంగా సింగరేణిలో ఒప్పంద ప్రాతిపదికన ఇస్తున్న ఉద్యోగాలు 82 శాతం స్థానికులకు ఇచ్చేందుకు ప్రభుత్వం జీవో అమలు చేసిందని తెలిపారు. ఇట్టి ఆత్మీయ సమ్మేళనంలో కార్యకర్తలతో కలిసి నియోజక వర్గంలో నెలకొన్న సమస్యలు తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఉపేందర్ గౌడ్, కాంపెల్లి సమ్మయ్య, గుడ్ల రమేష్, సొతుకు సుదర్శన్, నేరువట్ల శ్రీను, పాషా తదితరులు పాల్గొన్నారు.



## చెన్నూర్ నియోజకవర్గంలో వివేక్ తనయుడు గడ్డం వంశీకృష్ణ పర్యటన

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 20, సూర్య మేజర్ న్యూస్.**
చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి తనయుడు గడ్డం వంశీకృష్ణ చెన్నూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయానికి కారకులైన కార్యకర్తలకు కృతజ్ఞతాభివందనాలను తెలియజేస్తూ పర్యటించారు, ఇందులోభాగంగా బుధవారం రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంకు విచ్చేయడం జరిగింది, ఆయనకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు,
తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో చెన్నూరు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గడ్డం వివేక్ వెంకటస్వామి ఘనవిజయం సాధించడం అందరికి తెలిసిన విషయమే, చెన్నూరు నియోజకవర్గం పొత్తులో భాగంగా సిపిఐ పార్టీకి కేటాయిస్తున్నట్టుగా తెలిసి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆసంతృప్తికి లోనయ్యారు కొన్ని నాటకీయ పరిణామాల మధ్య కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వివేక్ వెంకటస్వామి తెరమీదకి వచ్చారు అప్పటికే ప్రచారానికి సమయం తక్కువగా ఉండడంతో వివేక్ వెంకటస్వామి తనయుడు గడ్డం వంశీకృష్ణ చెన్నూరు నియోజకవర్గంలో ప్రచార కార్యక్రమాలను ముందుండి నడిపించారు, వివేక్ వెంకటస్వామి సుమారు 37వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో తన ప్రత్యర్థి బాల్క సుమన్ పై ఘన విజయం సాధించిన సంగతి అందరికీ తెలిసిందే, ఇందులో భాగంగా నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతానికి వెళ్లి కాంగ్రెస్ కార్యకర్తలకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు, ప్రతి ప్రాంతంలో నిర్వహించాల్సిన హామీలను సైతం అడిగి తెలుసుకున్నారు తొందరలోనే ఓ కమిటీని ఏర్పాటు చేసుకుందామని తెలియజేశారు.



సూర్య



# జిల్లాలో ఘనంగా కోమటి రెడ్డి ప్రతీక్ రెడ్డి 12 వ వర్ధంతి వేడుకలు

## -కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవాకార్యక్రమాలు.

**ఆదిలాబాద్ , డిసెంబర్ 20 సూర్య మేజర్ న్యూస్,**

తెలంగాణ రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఏకైక తనయుడు కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి స్వర్గస్తులై నేటికీ 12 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా బుధవారం జిల్లాలో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి 12 వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.మంత్రి కోమటి రెడ్డి






వెంకట్ రెడ్డి వీరాభిమాని అయిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు తుల అరుణ్ కుమార్ ( తుల సుభాష్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ ) ఆదిలాబాద్ జిల్లాలో కోమటి రెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.తలమడుగు మండలంలోని ప్రముఖ సాయిలింగి గ్రామ వృద్ధాశ్రమంలో ఉంటున్న వృద్దులందరికీ బ్లాంకెట్లను పంపిణీ చేశారు.అలాగే సాయిలింగి గ్రామంలో గల ప్రైమరీ పాఠశాలలో ఒకటవ తరగతి నుండి ఐదవతరగతి లోపు విద్యార్థిని విద్యార్థులకు బ్యాగులు,పెన్నులు, పెన్సిల్లు,సాక్సులు తదితర సంబంధిత వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తులారు మాట్లాడుతూ, తను మరణించి 12 సంవత్సరాలు గడిచినా ప్రతీక్ రెడ్డి మాత్రం నల్గొండ ప్రజల మనసుల్లో నుండి మాత్రం వెళ్ళలేదన్నారు.ఎందుకంటే ప్రతీక్ రెడ్డి మరణాంతరం కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ను మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఏర్పాటు చేసి ఎన్నో రకాల సామాజిక సేవా కార్యక్రమాలను ఆనాటి నుంచి నేటికీ నిరంతరం ఏదో ఒక రూపంలో కొనసాగిస్తున్నారని సూచించారు. పేద ప్రజలకు,బడుగు బలహీన వర్గాల ప్రజలకు విద్య,వైద్యం ,ఉపాధి వంటి రంగాల్లో సహాయ పడుతున్నారు.ప్రతీక్ ఫౌండేషన్ సేవలు ఒక్క నల్గొండ జిల్లాకే పరిమితం కాకుండా ఈ సంవత్సరం మాత్రం అదిలాబాద్ జిల్లాలో కూడా మొదలయ్యాయన్నారు.ప్రజల గుండెల్లో కోమటి రెడ్డి ప్రతీక్ రెడ్డి చిరస్మరణీయ స్థానం ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని తన వంతుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తలమడుగు మండల ఎంపీపీ కళ్యాణం రాజేశ్వర్,కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి చట్ల మహేందర్ ,యువ నాయకులు జక్కుల అభిరామ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తొడసం దౌలత్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# చట్టసభల్లో బీసీలకు 50% రిజర్వేషన్ల సాధనకై పాదయాత్ర

**మంచిర్యాల రూరల్ , డిసెంబర్ 20 , సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తా నుండి జిల్లా పాలనాధికారి కార్యాలయం వరకు బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ ఇప్పుడు జరుగుతున్న పార్లమెంట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేసారు.బీసీ సంఘాల ప్రధాన డిమాండైన రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి




బీసీల చిరకాల ఆకాంక్షను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ పాదయాత్ర నిర్వహించామని తెలిపారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 76 సం,అవుతున్న బీసీల డిమాండ్లు పరిష్కారం కాకపోవడం ప్రజాస్వామ్యానికే మాయని మచ్చ అన్నారు , ప్రజాస్వామ్య దేశమని గొప్పగా చెప్పుకుంటున్న దేశంలో బీసీలు విద్య , ఉద్యోగ , ఆర్థిక రాజకీయ కాంట్రాక్టు పారిశ్రామిక రంగాలలో పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు జనాభా ప్రకారం అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పించాలన్నారు , దేశంలో రాష్ట్రంలో గత 40 సంవత్సరాలుగా బీసీ ఉద్యమాలు నడుస్తున్నప్పటికీ దేశ జనాభా లో 10 శాతం రాష్ట్ర జనాభాలో ఏడు శాతం ఉన్న అగ్రవర్ణాలు అగ్రకులాలు చేతిలో ఉన్న పార్టీలే దేశాన్ని రాష్ట్రాన్ని గత 76 సంవత్సరాలుగా పాలిస్తున్నారని ,దేశ జనాభాలో 60% రాష్ట్ర జనాభాలో 56 శాతం ఉన్న బీసీలను అగ్ర కులాలే పాలిస్తున్నాయని , 32 పార్టీలు రిజర్వేషన్ బిల్లు కు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వానికి లేఖలు ఇచ్చినప్పటికీ బిల్లు ప్రవేశ పెట్టక పోవడమంటే బీసీలను రాజకీయ వివక్షకు గురి చేయడం అవుతుందని ,బిజెపి ప్రభుత్వం బీసీల ఆగ్రహానికి గురికాక ముందే బీసీలకు రావాల్సిన ప్రజాస్వామ్యవాటా ఇవ్వాలని డిమాండ్ చేసారు. బీసీలకు రిజర్వేషన్ ఇవ్వలేని పక్షంలో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి సంఘం లక్ష్మణ్ , పట్టణ అధ్యక్షులు బోడెంకి మహేష్ ,శ్రీపతి రాములు , కొమ్ము రాజన్న , కీర్తి బిక్షపతి , ములుగూరి వెంకటేష్, గుండా రాజమల్లు, అంకం సతీష్ , బోరే శేఖర్ , రవీందర్ ,చెంద్రగిరి చంద్రమౌళి బైర మల్లేష్ , వలస శ్రీనివాస్ బొప్పా అంజన్న , అన్నారపు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 21న జిల్లా స్థాయి యువజనోత్సవాలు..జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ,డిసెంబర్ 20, సూర్య మేజర్ న్యూస్:**

యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21న జిల్లా స్థాయి యువజనోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు యువజనోత్సవ పోటీలు నిర్వహించడం జరుగుతుందని,ఈ నేపథ్యంలో జిల్లాకు చెందిన యువ కళాకారులకు జానపద నృత్యం, పాట (వ్యక్తిగత, సమూహ విభాగాలలో), లైఫ్ స్కిల్స్‌కాంపోనెంట్, ఫొటోగ్రఫీ లలో ఈ నెల 21న ఉదయం 11 గం.లకు జిల్లా కేంద్రంలోని ఎఫ్.సి.ఎ. ఫంక్షన్‌హాల్‌లో పోటీలు నిర్వహించడంజరుగుతుందని, పోటీలలో ప్రథమ స్థానం పొందిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాకు చెందిన కళాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# గ్రామాలలో కొనసాగుతున్న భారత్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాలు



**భైంసా,డిసెంబర్ 20 సూర్య మేజర్ న్యూస్,**

భైంసా మండలంలోని బోరిగాం,హంపోలి(కే) గ్రామలలో వికాసిత్ భారత్ సంపర్క అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిర్మల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు తాలోడ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి గ్రామంలోని ప్రజలకు వివరించారు. అంతేకాకుండా ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందని వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బండారి అశోక్,బోరిగాం గ్రామ సర్పంచ్ దత్తురాం పాటిల్,బోరిగాం బూత్ అధ్యక్షుడు అశోక్ పటేల్,హంపోలి బూత్ అధ్యక్షుడు గణేష్ జాదవ్,యువకులు,రైతులు,మహిళలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ముధోల్ మాజీ ఎమ్మెల్యే బొస్లే నారాయణ రావ్ పటేల్



**భైంసా,డిసెంబర్ 20 సూర్య మేజర్ న్యూస్,**

భైంసా మండలంలోని కామోల్ గ్రామానికి చెందిన గుమ్ముల దృపద బాయి కొద్దిరోజుల క్రితం గ్యాస్ సిలిండర్ పేలి మృతి చెందడం జరిగింది.ముధోల్ మాజి ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్ బుధవారం రోజున బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ మంటల ద్వారా ఇల్లు కోల్పోయిన బాధితులకు ఇందిరమ్మ ఇళ్ల ద్వారా 5 లక్షల రూపాయల రుణాన్ని అందేలా కృషి చేస్తానని అన్నారు.అంతేగాకుండా ఈ సంఘటనను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.వీరితోపాటు కాంగ్రెస్ నాయకులు ఆనంద్ రావు పటేల్,రాంచందర్ రెడ్డి,శంకర్ చంద్రె,గ్రామ కాంగ్రెస్ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ముధోల్ పాఠశాల విద్యార్థిని ఎంపిక

**ముధోల్ ,డిసెంబర్ 20 సూర్య మేజర్ న్యూస్,**

ముధోల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని నవిత హనుమకొండలో జరిగే రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం జరిగింది.ఈ సందర్భంగా



విద్యార్థినిని ముధోల్ మండల సర్పంచ్ వెంకటాపురం రాజేందర్ అభినందించారు.తమ పాఠశాల నుండి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎన్నిక కావడం ఆనందంగా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# బెల్లంపల్లి-2వ టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి తనిఖీ చేసిన బెల్లంపల్లి ఏసీపీ సదయ్య

**బెల్లంపల్లి డిసెంబర్ 20 సూర్యా మేజర్ న్యూస్**

వార్షిక తనిఖీల్లో భాగంగా బెల్లంపల్లి ఏసీపీ సదయ్య బెల్లంపల్లి-2వ టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ పరిసరాలను అధికారులతో కలిసి పరిశీలించి 5ఎస్ అమలు తీరును పరిశీలించారు.పోలీస్ స్టేషన్ రికార్డ్స్ ను మరియు పోలీస్ స్టేషన్ లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను తనిఖీ చేసి పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదయిన కేసుల, పోలీస్ స్టేషన్ రికార్డ్స్ పరిశీలించి, పెండింగ్లో ఉన్న కేసులను త్వరగా పూర్తిచేయాలని, అయా కేసులలో పట్టుబడిన ప్రాపర్టీ నీ కోర్టులో డిపాజిట్ చేసి, క్లోజ్ అయిన కేసులలో కోర్ట్ అనుమతితో డిస్పోసల చేయాలని సీఐ,ఎస్ఐ లకి సూచించారు. ఈ సందర్భంగా ఏసీపీ సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ నందు 5ఎస్ , ఫంక్షన్ వర్టికల్స్ అమలు అయ్యేటట్లు చూసుకోవాలని, సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో వర్టికల్స్ వారిగా వారి విధులు అడిగి తెలుసుకొన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాంటి కేసులు నమోదు అవుతున్నాయో ఎస్ఐ ని అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని




ప్రణాళికతో పకడ్బందీగా విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బంది కి సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో బ్లూ కోల్ట్స్ విధులు నిర్వహిస్తున్నాయని, తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. సిబ్బంది అందరూ బాధ్యతయుతంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని,పోలీస్ కి మంచి పేరు తీసుకురావాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ సీఐ రాజ్ కుమార్ గౌడ్, బెల్లంపల్లి-2వ టౌన్ ఎస్ఐ రమేష్ ఉన్నారు.

## రాజ్యాంగ నిర్మాత కుటుంబాన్ని కించపరిస్తే సహించంబిఎస్ఐ జిల్లా అధ్యక్షుడు వాగ్మారే రమేష్ బాబు

**ముధోల్, డిసెంబర్20,సూర్య మేజర్ న్యూస్**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కుటుంబాన్ని కించపరిస్తే సహించబోమని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు వాగ్మారే రమేష్ బాబు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ముధోల్లోని అంబేద్కర్ నగర్ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మనుమడు భీమ్రావు యశ్వంత్ రావు అంబేద్కర్ను భారతీయ బౌద్ధ మహాసభ నుండి తొలగించడం జరిగిందని సామాజిక మాధ్యమాల్లో కొందరు ప్రచారం చేయడం సత్యదూరం అన్నారు. దళిత బహుజనులు ప్రస్తుత స్థాయిలో ఉన్నారంటే అది రాజ్యాంగ నిర్మాత పెట్టిన భిక్షేనని తెలిపారు. తమ స్వార్థం కోసం సామాజిక మాధ్యమాల్లో భారతీయ బౌద్ధ మహాసభ గురించి ప్రకటనలు చేయడం మానుకోవాలన్నారు. భారతీయ బౌద్ధ మహాసభను దేశవ్యాప్తంగా విస్తరించడంలో బాబాసాహెబ్ కుటుంబం ఎంతో శ్రమించిందని వెల్లడించారు. ఇకముందు ఇలాంటి అసత్యపు ప్రచారం చేసే ముందు ఆలోచించాలని లేనియెడల వారిని బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ ఉత్తర తెలంగాణ ఉపాధ్యక్షుడు వాగ్మరే నారాయణ జిల్లా ఆర్గనైజర్లు లక్ష్మణ్ గడపాలే, గంగాధర్ శృంగారే, గంగాధర్ గడపాలే, విశ్వంబర్ జోన్దలే, బౌద్ధ ఉపాసకులు జల్బా వాగ్మారే, గంగాధర్ గడపాలే, పురుషోత్తం వాగ్మారే, తదితరులు, పాల్గొన్నారు.



# బెల్లంపల్లిలో గంజాయి పట్టుకున్న పోలీసులు

**బెల్లంపల్లి డిసెంబర్ 20 సూర్యా మేజర్ న్యూస్**

బెల్లంపల్లి పోలీస్ వారికీ వచ్చిన నమ్మదగిన సమాచారం ప్రకారం ఒక వ్యక్తి కొత్త బస్ స్టాండ్ సమీపంలో గంజాయి కలిగివున్నాడు అని తెలియగా వెంటనే బెల్లంపల్లి టౌన్ ఇన్స్పెక్టర్ తహసీల్దార్ మరియు తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలం వద్దకు వెళ్లగా అక్కడ ఒక వ్యక్తి పోలీస్ వారి రాకను గమనించి పారిపోవుటకు ప్రయత్నం చేయగా వెంటనే పోలీస్ వారు అతనిని పట్టుకొని తనిఖీ చేయగా అతని వద్ద 350 గ్రాముల గంజాయి కలదు వెంటనే అతనిని తహసీల్దార్ సమక్షంలో విచారించగా అతను తన పేరు షేక్ జమీర్ ని,, బెల్లంపల్లి బస్తీ అని తెలిపి గత కొంత కాలంగా గంజాయి సేవించుటకు బానిస అయ్యి ఏ పని చేయకుండా మరొక వ్యక్తి షేక్ యునుస్ తో కలిసి బల్లార్ష రైల్వేస్టేషన్ ప్రాంతంలో గంజాయి కొనుగోలు చేసి ఇక్కడకు తీసుకు వచ్చి యువకులకు అమ్మడమేగాక తాము సేవిస్తున్నట్లు విచారణలో తెలినది. వెంటనే పంచనామా నిర్వహించిన అనంతరం అతనిని పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం గౌరవ న్యాయస్థానం ముందు ప్రవేశ పెట్టనైనది. ఇతని పై గత నెలలో కూడా బెల్లంపల్లి వన్ టౌన్ నందు కేసు నమోదు అయినప్పటికీ తన పద్ధతి మార్చుకోకుండా మరల గంజాయి సేవిస్తూ యువత ను పాడు చేస్తున్నందుకు గాను అతనిని రిమాండ్ చేయనైనది.పోలీస్ వారి సూచన బెల్లంపల్లి లో ఇంకా ఎవరైనా వ్యక్తులు గంజాయి సేవించడం గాని అమ్మడం గాని చేస్తున్నట్లు ప్రజల దృష్టికి వస్తే వారి వివరాలు తెలిపిన యెడల



వారిపై కఠిన చర్యలు తీసుకొనబడుతాయి. వివరాలు ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా ఉంచబడును.గంజాయి అక్రమ రవాణా మరియు సేవించే వారికీ హెచ్చరిక బెల్లంపల్లి పట్టణంలో ఎవరైనా గంజాయి సేవించిన లేదా అక్రమ రవాణా చేసిన వారిని పట్టుకొని జైలుకు పంపడమే గాక వారిపై రామగుండం సీపీ ఆదేశానుసరం పీడీ యాక్ట్ నమోదు చేయబడును. బెల్లంపల్లి వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ బన్సీలాల్

## స్వచ్ఛభారత్ పితామహుడు సంత్ గాడ్గేబాబా

**ముధోల్, డిసెంబర్20,సూర్య మేజర్ న్యూస్**

స్వచ్ఛభారత్ స్ఫూర్తి ప్రదాత అయిన సంత్ గాడ్గేబాబా పరిసరాల పరిశుభ్రతకు ప్రజల్లో చైతన్యం కల్పించిన మహనీయుడని ది బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా భైంసా అధ్యక్షులు ప్రసంజీత్ హేమ్లే అన్నారు. భైంసా రజక సంఘంలోని ధోబీ గల్లీలో బుధవారం రోజున రజక సంఘం, బిఎస్ఐ భైంసా శాఖ ఆధ్వర్యంలో 67 వ



సంత్ గాడ్గేమహారాజ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గొప్ప సామాజిక సంఘసంస్కర్త అయిన సంత్ గాడ్గేబాబా 150 పాఠశాలలు, ట్రస్టులు, గోశాలలు, శరణాలయాలు, ఆస్పత్రులు, వృద్ధాశ్రమాలు, ధర్మశాలలు స్థాపించి అభివృద్ధి చేయడానికి దోహదపడ్డారన్నారు ఆయనను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని స్వచ్ఛభారత్ కోసం తమ వంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భైంసా రజక సంఘం సొసైటీ సభ్యులు, భూమన్న, భీమేష్, సాయినాథ్, శంకర్, ముత్యం, బిఎస్ఐ భైంసా అధ్యక్షులు ప్రసంజీత్ హేమ్లే, నాయకులు, పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కు ఉచిత వైద్య శిబిరం



**ముధోల్, డిసెంబర్20,సూర్య మేజర్ న్యూస్**

తానూర్ మండల కేంద్రంలోని హరిజన వాడ పాఠశాలలో బుధవారం వికలాంగ విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. శ్రీనివాసరావు విద్యార్థులను పరీక్షించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల కు మెరుగైన చికిత్స తో పాటు ఉచిత సేవ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. వికలాంగ విద్యార్థులుసద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు సునీత, ఉపాధ్యాయులు భూమన్న, గంగాధర్, సాయినాథ్, ముకుందాస్, పోషకులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి**

**బెల్లంపల్లి డిసెంబర్ 20 సూర్యా మేజర్ న్యూస్.** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయింది కావున మీరు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి 1/ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సామాజిక భద్రత కల్పించాలి 2/ప్రతి పట్టణంలో ఆటోనగర్ లు ఏర్పాటు చేయాలి 3/ రవాణా వాహనాల ఫిట్నెస్ చాలన్లను సంవత్సరానికి ఒకసారి సమీక్షించాలి 4/ రవాణా వాహనాల సింగిల్ పర్మిట్ విధానాన్ని సంవత్సరానికి ఒకసారి సమీక్షించాలి 5/ సంవత్సరానికి 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలి ఇవన్నీ అందిస్తూ మహాలక్ష్మి పథకం మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు అమలు చేసిన రోజు నుండి ఆటోలలో వెళ్లే ప్రయాణికులు లేక ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారు మహాలక్ష్మి పథకం అందరికీ ఫ్రీ సర్వీస్ ఎత్తివేసి వికలాంగులకు 60 ఏళ్ల పైబడి వారికి విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి మహాలక్ష్మి పథకం అమల్లో ఉన్న అన్ని సంవత్సరములు ప్రభుత్వం ఆర్టీసీ వారికి టిక్కెట్ పై డబ్బులు చెల్లిస్తున్నట్టు ఆటో డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉన్న ప్రతి ఆటో డ్రైవర్ కు ప్రభుత్వము ద్వారా ప్రతినెల 15వేల రూపాయలు ఆటో డ్రైవర్ కుటుంబానికి అందజేయాలి యూనియన్ లీడర్ కట్ట రామ్ కుమార్ అన్నారు,

# వ్యవసాయంలో అధిక సాంద్రత సాగు విధానమే ఉత్తమం

## -అధిక దిగుబడి సాధించిన ఇటిక్యాల యువరైతు



**పెంబి,డిసెంబర్ 20, సూర్య మేజర్ న్యూస్**

పత్తి పంటను అధిక సాంద్రత విధానంలో సాగు చేయడం వల్ల గణనీయమైన దిగుబడులను సాధించవచ్చు అని ఖానాపూర్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకురాలు సుజాత అన్నారు. మండల పరిధిలోని ఇటిక్యాల గ్రామ శివారులో యువ రైతు గుగ్లావత్ సంతోష్ కు చెందిన వ్యవసాయ భూమిలో స్థానిక అధికారులు అధిక సాంద్రత విధానంలో పత్తి పంట సాగు పై నిర్వహించిన క్షేత్ర ప్రదర్శన సత్ఫలితాలను ఇవ్వడంతో బుధవారం రోజున ఏ.డి.ఏ సుజాత ప్రదర్శణా క్షేత్రాన్ని సందర్శించి పత్తి సాగు, దిగుబడి సంబంధిత విషయాల గురించి రైతు అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ఖరీఫ్ పంట కాలంలో నిర్వహించిన ఈ ప్రయోగంలో రైతు ఎకరానికి సుమారుగా 14 క్వింటాల్ల పత్తి దిగుబడి సాధించినట్లు అధికారులు తెలిపారు. కాగా గత సంవత్సరం ఇదే పంట భూమిలో ఎకరానికి కేవలం 10 క్వింటాల్ల లోపే పత్తి దిగుబడి వచ్చినట్లు రైతు సంతోష్ తెలిపారు. అధిక సాంద్రత విధానంలో ఎకరానికి సరాసరి నాలుగు క్వింటాళ్ల అధిక దిగుబడి వచ్చిందని తద్వారా 28 వేల రూపాయల అదనపు ఆదాయం సమకూరిందని రైతు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏ.ఈ.ఓ రాజ్ కుమార్, రైతులు సంతోష్, ప్రేమ్ సింగ్, బాబు లాల్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 20 నుండి 26 వరకు జరుగు సిపిఐ పార్టీ 99 ఆవిర్భావ వేడుకలను జయప్రదం చేయండి

## -సిపిఐ పార్టీ రాష్ట్ర జిల్లా కార్యదర్శి: రామడుగు లక్ష్మణ్

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 20, సూర్య మేజర్ న్యూస్.**

రామకృష్ణపూర్ సిపిఐ పార్టీ కార్యాలయంలో బుధవారం సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేసారు, అనంతరం కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పట్టణ కార్యదర్శి మిట్ట పెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. డిసెంబర్ 20 నుండి 26 వరకు జరుగు సిపిఐ 99 ఆవిర్భావ వేడుకలను పట్టణ మండల గ్రామ స్థాయిలలో అరుణ పతాకలను ఎగురవేసి ఘనంగా నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది 1925 డిసెంబర్ 26న కాన్పూర్లో ఆవిర్భవించినటువంటి పార్టీ ఆవిర్భవించినాడే దున్నే వారికి భూమి కావాలని పార్టీ చెప్పడం జరిగినది నాటి నుండి నేటి వరకు బడుగు బలహీన వర్గాల పేద ప్రజల కార్మిక కర్షకుల కోరకు ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదీ ఈనెల 26వ తేదీన పార్టీ ఆవిర్భావ వేడుకల సందర్భంగా సాయంత్రం 5 గంటలకు మంచిర్యాల జిల్లా కేంద్రంలో ప్రదర్శన సభ నిర్వహించడం జరుగుతుంది పార్టీ ప్రజాసంఘాలు కార్మికులు కర్షకులు మేధావులు అందరూ పాల్గొని జయప్రదం చేయగలరు కోరారు ఈ కార్యక్రమంలో సీపీఐ జల్లా సమితి సభ్యులు మిట్ట పెల్లి పౌలు, నక్క వెంకటస్వామి, వనం సత్యనారయణ, మహిళ సమాఖ్య పట్టణ కార్యదర్శి గాజుల మనేక్క, డి హెచ్ పి ఎస్ నాయకులు మారపెల్లి రవి, అత్మకురి వెంకటేష్, ఏఐవైఎఫ్ నాయకులు ఈరవేని రవీందర్, మమిడాల సత్యం, సిపిఐ పార్టీ నాయకులు శటగోపం కిష్టయ్య, తొకల రాజన్న, బైర కోమురెల్ళి, కుక్క దేవానంద్, గాజుల రాయమల్లు, పొలవేని చెందర్ తదితరులు పాల్గొన్నారు.



# సంపూర్ణ అంధత్వ నిర్మూలన లక్ష్యం

## -ముధోల్ మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణరావు పటేల్

## -ముధోల్ కంటి ఆసుపత్రిలో 27వ వార్షికోత్సవ వేడుకలు



**ముధోల్, డిసెంబర్20,సూర్య మేజర్ న్యూస్**

సంపూర్ణ అంధత్వ నిర్మూలన లక్ష్యంగా ఎల్వి ప్రసాద్ నేత్ర విజ్ఞాన సంస్థ పనిచేస్తుందని ముధోల్ మాజీ ఎమ్మెల్యే బి. నారాయణరావు పటేల్ అన్నారు. బుధవారం ముధోల్ మండల కేంద్రంలోని భోస్లే



గోపాల్ రావు పటేల్ కంటి ఆసుపత్రి 27వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యాయ్యి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కంటి వ్యాధితో బాధపడే వారికి ప్రధాన పట్టణాలకు ధీటుగా స్థానికంగానే కంటి వ్యాధులను గుర్తించి చికిత్స అందించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు 6 నెలలకు ఒకసారి కంటి పరీక్షలను విధిగా చేసుకోవాలని సూచించారు. కంటి ఆసుపత్రిలో నిరుపేదలకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయడంతో పాటు శస్త్ర చికిత్సలు సైతం చేస్తున్నారన్నారు. క్లిష్టమైన కంటి సంబంధిత వ్యాధులకు స్థానికంగానే అత్యాధునిక పద్ధతిలో వైద్యం చేస్తున్నారన్నారు. ఆసియా ఖండంలోనే ముధోల్ కంటి ఆసుపత్రి ప్రత్యేకంగా గుర్తింపు పొందిందన్నారు. ఇప్పటివరకు 668700 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 82614 మంది రోగులకు శస్త్ర చికిత్సలు నిర్వహించారు. ఆస్పత్రిలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది అంకితభావంతో పనిచేస్తూ రోగుల మన్ననలు పొందడం అభినందనీయమన్నారు. రోగుల సౌకర్యార్థం కొత్త భవనాలను సైతం నిర్మించడం జరుగుతున్నదని వివరించారు. 100% అంధత్వ నిర్మూలనకై కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఉద్యోగులకు సన్మానించి బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో ఎల్వి ప్రసాద్ వైద్య విజ్ఞాన సంస్థ వైస్ చైర్మన్ డాక్టర్. రాజీవ్ రెడ్డి, డాక్టర్. వర్షారాటి, డాక్టర్. సోమశిలా మూర్తి, అడ్మినిస్ట్రేటర్ జోజి ప్రసాద్, డాక్టర్. దీక్ష, డాక్టర్. యాధా గోయల్, టీఎస్ నెట్వర్క్ అడ్మినిస్ట్రేటర్ నరేష్ రావు, అడ్మినిస్ట్రేటర్ సందీప్ రావు, స్థానిక సర్పంచ్ వెంకటాపుర్ రాజేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ చంద్రే, జిల్లా మైనార్టీ జనరల్ సెక్రటరీ ఎం.ఏ లతీఫ్, బెజ్జంకి ముత్యం రెడ్డి, నాయకులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# నూతన ప్రిన్సిపల్ కు ఘన సన్మానం

**బెల్లంపల్లి డిసెంబర్ 20 సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతన ప్రిన్సిపల్ గా బాధ్యతలు స్వీకరించిన టీ ఎస్ ప్రవీణ్ కుమార్ ను ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు ముద్దం శివప్రసాద్, పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ హాజి బాబా ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం డిగ్రీ కాలేజ్ కు రావలసిన పీజీ కళాశాల గురించి ప్రిన్సిపల్ తో చర్చించి, ఎలాగైనా సరే బెల్లంపల్లి లో పీజీ కళాశాలను ఏర్పాటు చేయించడంలో అధికార పార్టీ విద్యార్థి విభాగంగా తమ సహకారం ఉండుందని అన్నారు. అదేవిధంగా కళాశాలకు కావలసిన ఎలాంటి అభివృద్ధి పనైనా దానికి ఎన్ ఎస్ యు ఐ పూర్తి మద్దతు ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఇడిగిరాల అరుణ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల నేతృత్వంలో విద్యార్థులకు బ్యాగులు, భోజన ప్లేట్లు పంపిణీ

**మందమర్రి టౌన్ డిసెంబర్ 20, సూర్య మేజర్ న్యూస్.**

విద్యార్థులు శ్రద్ధగా విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు



అధిరోహించాలని ఆశిస్తూ మందమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ ఓర్రే గడ్డ ప్రభుత్వ పాఠశాలలో బుదవారం స్టేషన్ రోడ్ లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 1990-91 బ్యాచ్ పూర్వ విద్యార్థుల నేతృత్వంలో బ్యాగులు, భోజన ప్లేట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులైన కొత్తపల్లి రమేష్, నేరువట్ల రాయలింగు, ఉప్పులేటి నరేష్, కొప్పిషెట్టి యోగానందరావులు మాట్లాడుతు గత రెండు దశాబ్దాల క్రితం ఆవిర్భవించిన పూర్వ విద్యార్థుల కమిటి నేతృత్వంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని అందులో భాగంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు భోజన పల్లాలు, బ్యాగులను పంపిణీ చేశామని తెలిపారు. రానున్న రోజుల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేపట్టనున్నట్లు పూర్వ విద్యార్థులు తెలిపారు. విద్యార్థులకు బ్యాగుల పంపిణీ చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సమ్మయ్య, దాసరి రాజనర్సు, సప్పిడి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిని రిమాండ్ కు తరలింపు

**సోన్, సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన ఐదుగురు యువకులు ఈ నెల 15వ తేదీన రాత్రిలో రోడ్డుపై కూర్చుంటే మద్యం సేవిస్తున్న వారిపై కేసు నమోదు చేసి బుధవారం రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై రవీందర్ తెలిపారు. ఎస్సై రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 15 వ తేదీన రాత్రి 11.45 గంటలకు మాదాపూర్ గ్రామం నుండి రోడ్డు పక్కన ఐదుగురు వ్యక్తులు మద్యం సేవిస్తూ ఇతరులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని 100 డైల్ కాల్ రాగా , పెట్రో కార్ సిబ్బంది రామకృష్ణ, శేఖర్ లు 100 డయల్ కాల్ అటెండ్ కావడానికి వెళ్లి పెట్రో కార్ ఆపి చూస్తుండగా, సీసీ రోడ్డు పై మద్యం సేవిస్తున్న మాదాపూర్ గ్రామానికి చెందిన ఐదుగురు వ్యక్తులైన పెసరి మురళి, పెసరి నవీన్, బర్మా ప్రవీణ్ కుమార్ , పెసరి దామోదర్, మేకల నిఖిల్ అనే వ్యక్తులు మీకు ఎవరు కాల్ చేశారు, ఎందుకు మీరు ఇక్కడికి వచ్చారు అని బూతులు మాట్లాడుతూ పెట్రో కార్ సిబ్బందిపై దౌర్జన్యం చేస్తూ, ఐదుగురు వ్యక్తులు మూకుమ్మడిగా దాడి చేయడానికి ప్రయత్నించి పెట్రో కార్ యొక్క కుడి సైడ్ మిర్రర్ ను ధ్వంసం చేసినారని ఇట్టి వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై రవీందర్ తెలిపారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టి బుధవారం ఆ ఐదుగురు వ్యక్తులను రిమాండ్ కు తరలించగా, అడిషనల్ పి. పి. సతీష్, ఇతరుల వాదోపవాదాలు విన్న తర్వాత మెజిస్ట్రేట్ ఆ ఐదుగురు వ్యక్తులు పోలీస్ సిబ్బందిపై దౌర్జన్యం పాల్పడింది, బూతులు తిట్టింది, పెట్రో కారు ను ధ్వంసం చేసింది వాస్తవమేనని ఆ ఐదుగురు వ్యక్తులను రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్ఐ రవీందర్ తెలిపారు.